ఫ్రయడ్ క్రూప్ గ్రసన్ వర్క్సు మి. జి. మాగ్డబర్గు.
హారబర్గర్ ఈసేన్-యు బ్రాంజేవేర్కు ఏ. జీ. హార్బర్గు.

పూర్తి వివరములకు.—

క్రూప్ ఇండియన్ ట్రేడింగ్ కంపెనీ, లిమిటెడ్

ఆంధ్రదేశవార్తలు

ఆంధ్రాభ్యుదయ దినము — సంవత్సరాది

౨౪-౩-౧౯౩౬ తేదీ ఆంధ్రులందరకును పరమపవిత్రదినము. ఉగాదిపండుగను ప్రతిఆంధ్రుడు తనదిగ్విజయముగ సాగించుకొనును. అనాడే తెలుగుదేశమంతటను ఆంధ్రాభ్యుదయమహోత్సవమును జరిపించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ఇందునుగురించి ఆంధ్ర మహాసభా కార్యదర్శి శ్రీసుసర్ల శ్రీరామ నృసింహంగారును. ఆంధ్ర స్వరాజ్యపార్టీ కార్యదర్శి శ్రీ గుమ్మిడిదల సుబ్బారావు పంతులుగారును ఆంధ్రనాయకులందరికిని సమ్మతులకై వ్రాసి యున్నారు. ఈయుత్సవమునుగురించి త్వరలో కరపత్రములద్వారాను, పత్రికలద్వారాను విశేష ప్రచారము గావించి "ఆంధ్రాభ్యుదయ దినము"ను దేశమంతటను జరుగునట్లు ప్రయత్నింపగలరు.

సంవత్సరాదినాడు ఉదయముననే ఊరేగింపు ఉత్సవము చేయుట, పసుపుతోరములను ప్రతిచోట వేలాది తయారు చేసి ఆరోజున "ఆంధ్రదీక్ష"ను ప్రతి ఆంధ్రునికి నిచ్చుట, చేతికికట్టుట. సాయంత్రము బహిరంగసభ జరుపవలెనని ప్రతిపాదకులు కోరుచున్నారు. ఇంకను ఏమైనను సలహాలు యున్నచో పత్రికాముఖమున తెలుపగోరెదరు. ఈ యుత్సవమును తెలంగాణము, కోలారుసీమ, రాయలసీమ, సర్కారులలో అన్నిచోట్ల జరుపనగును. ఆంధ్ర రాష్ట్రములు ప్రత్యేకరాష్ట్రము కావలెననియు, యితరచోటుల తమకు వలయు సౌకర్యములకొరకును కోరవచ్చును. ఇది రాజకీయసంబంధమైనదికాదు కనుక అన్ని పక్షముల తెలుగువారును తోడ్పడగలరు. ఆనాడు విధిగా ఆంధ్రములోనే మాటలాడు టత్యవసరము. కాకతీయసీమ, కోలారుసీమలవారు ఆంధ్రభాషాభివృద్ధినిగురించి ఆనాడు తీర్మానించవచ్చును. ఈయుత్సవములు ఢిల్లీ, బొంబయి, పూనా, నాగపూర్, కలకత్తా, రంగూను, ఖర్గపూరు, జంషెడుపూరు, మరియు దక్షిణాదిపురములందును అనుసరించుటకై ప్రచారము జరుగనున్నది. పత్రికల ప్రోత్సాహము అత్యవసరమై యుండును.

ఆనాడు ప్రజల నాకర్షించుటకు ఆర్భిలను యీక్రింది వాక్యములతో పలుచోట్ల కట్టెదరట:-

౧. ఆంధ్ర రాష్ట్ర సంస్థాపనము ఆంధ్రుల ప్రధాన కర్తవ్యము.
౨. ప్రత్యేకరాష్ట్రము లేనిదే ఆంధ్రులు పూర్వౌన్నత్యమును పొందజాలరు.
౩. ఆంధ్రైక్యతను ప్రదర్శించుచు ఆంధ్రులు కార్యశూరులు కావలెను.
౪. చాళుక్యసీమ, కాకతీయసీమ, రాయలసీమ, కోలారుసీమ అంతయు ఆంధ్రభూమియే.
౫. ఆంధ్రులు వెయ్యిసం॥లు సామ్రాజ్యముల నేలిన పాలకజాతివారు
౬. నన్నయ తిక్కనాది మహాకవుల భాషను పెంపొందింపుడి.
౭. ప్రతాపరుద్రుని రాజ్యతంత్రమును జ్ఞప్తికి తెచ్చుకొనుడి.
౮. కృష్ణరాయలనాటి విజయనగర రాజ్యలక్ష్మిని స్మరింపుడు.
౯. రాజరాజనరేంద్రుని ఆంధ్రభాషా సేవ మన కాదర్శము
౧౦. రాష్ట్రేతరాంధ్రు లందరును సహోదరులే
౧౧. రెండుకోట్ల ౬౦ లక్షలాంధ్రుల భావి సౌభాగ్యమునకై పాటుబడుడు.

ఆంధ్రమహాసభ సాధారణ సమావేశము

ఆంధ్రమహాసభయొక్క సాధారణ సమావేశము అనంతపురములో మే నెలలో జరుగుటకు ఏర్పాటులు జరుగుచున్నవి. రాష్ట్రేతరాంధ్రు లందరిని అహ్వానించెదరు.

ఆంధ్ర విశ్వవిద్యాలయము

ఆంధ్ర విశ్వవిద్యాలయోపాధ్యక్షులు సర్ సర్వేపల్లి రాధాకృష్ణయ్యగారు ఆక్స్ఫర్డు యూనివర్సిటీలో మతోపన్యాసకులుగా నియమింపబడిరి గాన తత్స్థానమునకు మరొకరిని ఎన్నుకొనుటకై మార్చి ౨౬ తేదీ నిర్ణయింపబడినది, అభ్యర్థులుగా మదరాసు శాసనసభాధ్యక్షులు ఆనరబుల్ బెజవాడ రామచంద్రారెడ్డి, నెల్లూరు, గారు, హైకోర్టుప్రధాన న్యాయమూర్తిగా నుండి విరమించిన సర్. వేపా రామేశం పంతులుగారును, పూర్వం వైసుఛాన్సలర్‌గా నాలుగు సంవత్సరము లుండిన కట్టమంచి రామలింగారెడ్డి, చిత్తూరు, గారును పోటీ చేయుచున్నట్లు తెలియుచున్న, విశ్వవిద్యాలయ జనకుడు సర్ ఎ. పి. పాత్రోగారును, మద్రాసు శాసనసభాధ్యక్షులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి గారును కూడ యిందులకై యత్నించుచున్నటుల తెలియుచున్నది.

నిజాం ప్రభుత్వమువారు "గోల్కి" పత్రికను కొనుట

ఈపురమునుండి వెలువడుచున్న ఆంగ్ల మాసపత్రిక "గోల్కి"ని నిజాంప్రభుత్వపు వార్తావిచారణ శాఖ (Information Bureau) వారు మూడుప్రతులను నెలవారిగా పంపించుమని సదరుపత్రికావ్యవహర్తకు వ్రాసిరట. సదరుపత్రిక ఈసం॥ జనవరిసంచికలో "తెలంగాణా భావి పరిణామము" (Future of Telangana) అను వ్యాసమును వారు చూచినమీదట ఆపత్రికపై శ్రద్ధ గలిగియుండవచ్చును.

ఆంధ్ర దేశ గ్రంథాలయ సంఘము బెజవాడ

వార్షిక సమావేశము

పైసంఘ కార్యదర్శి అయ్యంకి వెంకటరమణయ్యగారిట్లు తెల్పుచున్నారు:-

ఈసంఘముయొక్క వార్షిక సామాన్యసంఘ సమావేశము ఈనెల ౧౫వ తేదీమధ్యాహ్నము ౧గంటకు పశ్చిమగోదావరిజిల్లా "ఉండి" గ్రామ పరిసరమున సూర్యోపాసకశిబిరమునందు జరుగును.

ఈక్రిందివిషయములు ఆలోచించబడును:-

౧. నూతనసంవత్సరమునకు కార్యనిర్వాహకవర్గము నెన్నుకొనుట: ౨. ముందుకార్యక్రమమునుగూర్చి యోచించుట: ౩. గ్రంథాలయ సర్వస్వముయొక్క ప్రకటనకై తగినఏర్పాటు చేయుట; ౪. పశ్చిమ గోదావరి జిల్లాయందు పనిచేయుటకై ఒకప్రచారకు నేర్పరచి ఆజిల్లాయందు గ్రంథాలయోద్యమ ప్రచార కార్యక్రమమును కేంద్రీకరించుట: ౫. గ్రంథాలయ సంఘము యొక్క కార్యక్రమమును శాఖల క్రింద విడదీయుట.

మైసూరు, దక్షిణాది ఆంధ్రులు

మైసూరులోనున్న ౧౭ లక్షలాంధ్రుల యొక్కయు, దక్షిణాదిలోని 30 లక్షల తెలుగువారియొక్కయు యోగక్షేమమును విచారించుటకు రెండు విచారణసంఘము లేర్పడిన విషయమే. వారి పర్యటనకు ముందుగా ఆంధ్రమహాసభా కార్యదర్శి సుసర్ల శ్రీరామ నృసింహం పంతులుగారు మైసూరురాష్ట్రము, దక్షిణాదికిని ఏప్రి 2 తేదీని ప్రయాణమై వెడలిపోవుచున్నారు. మైసూరులో 15 సెంటర్లను, తమిళనాటిలో 20 సెంటర్లను ఏర్పాటుచేసి వచ్చెదరు.

ఆంధ్రవార్తా సంగతి

బెజవాడలో రమారమి రెండునెలలు ప్రచురింపబడి అకస్మాత్తుగా ఆగిపోయిన బారిస్టరు డి. టి. రావుగారి తెలుగుదినపత్రిక "ఆంధ్రవార్త"నుగురించిన మనపత్రికలో కొంతసమాచారము ప్రచురింపబడియుండెను. ఈవిషయమై నిజాంరాష్ట్రాంధ్రులకు కొంత బాధ్యత కలదుగాన తెలసికొను టత్యవసరము. రెండునెలలు ప్రచురింపబడిన బెజవాడపత్రిక "గోలకొండ"కెందులకు పరిచయము చేయబడలేదో ఆశ్చర్యముగనున్నది. పత్రికాధిపతులకు హైదరాబాదులో తెలంగాణమున కంతటను ఒకే ద్వయిదినపత్రిక యున్నదని తెలియదా! కొలదిరోజులు పొరబడవచ్చునుగాని రెండునెలలు ఎరుగకపోవడమేనా!

అసలు నిజమైనసంగతియేమనగా సదరుదినపత్రిక ప్రారంభమగుటకు ముందువారమువరకు పూర్వం వారి వాణీప్రెస్సు కొన్నినెలల జీతమివ్వలేదని సమ్మెజరిగెను, N. S. R. పనివాండ్లసంఘపు ఉపాధ్యక్షుడు ఆసమ్మె ఎదుర్కొనలేక ఆపనివాండ్రను డిస్మిస్ చేసిరి. అనంతరము క్రొత్తపనివాండ్రతో పత్రిక ప్రారంభమయ్యెను. గొప్పత్యాగము చేసిన (25సం॥లు) శ్రీగా. హ. సర్వోత్తమ రావుగారిని వందేమాతరము నుండి సంపాదకులుగా తీసికొనిరి. పత్రిక సాగుచుండెను. అకస్మాత్తుగా ఒకస్పష్టీకరణబడిన అర్జియు ధరావతుకోరినట్లు వచ్చెనట. పత్రిక ఆగిపోయెను. కలక్టరు, ప్రభుత్వకార్యదర్శి శమ కేదీ తెలియదనిరి. [కల్పితనాటకముగా యున్నది ఇంతలోపత్రిక తిరిగి వచ్చేసూచనలే కనబడుటలేదు. సర్వోత్తమరావుగారు రీయూనిలోనే యున్నారు.

వివాహములు : సనాతనులక్రొత్తపంథ

శారదాశాసనము వచ్చిన తర్వాత సనాతనధర్మము పేరిట ప్రభుత్వమునకు భయపడి బాల్యవివాహములు నైజాం రాష్ట్రములోను, యానాం మున్నగు ఫ్రెంచి స్థలములలోను జరుపబడుచున్నవి. ఇపుడు సనాతనులు క్రొత్తపంథను ప్రారంభించుచున్నారు. ముందుగా బాల్యములోనే కన్యాదానము ఒక రోజులో బ్రిటిషిండియాలోనే స్వగృహములందే జరుగునట. కన్యాదానములో మంగళసూత్రధారణ కూడ యుండును. కాని అది అంతటితో ఆగిపోవును. తర్వాత ౧౪ సం॥ నిండిన తర్వాత సరిగా మిగత స్థాలీపాకాదికర్మయంతయు జరుగునట, కన్యాదానమయినంత మాత్రముననే వివాహము పూర్తికాదనియు, పూర్వముకూడ కన్యాదానమైన తర్వాత పండ్రెండు రోజులు మూరుకొని మరి మిగతకర్మ చేసికొనెడివారనియు ఆ పండ్రెండు రోజులు బహువారము మరినాలుగైదు సంవత్సరములుగాను స్వీకరించుకొనుట ప్రకృత పరిస్థితులలో ఆపద్ధర్మముగా తోచుచున్నదనియు తలంచి వారీ క్రొత్తమార్గమునకై గడంగబోవుచున్నారు.

ఆంధ్ర దేశ గ్రంథాలయ సంఘము బెజవాడ

సేవాశాఖ

ఈసంఘముయొక్క సేవాశాఖా సమావేశము ౧౫-౩-౩౬ తేదీ ఆదివారమురాత్రి ౯ గంటలకు పశ్చిమగోదావరిజిల్లా "ఉండి" గ్రామ పరిసరమున సూర్యోపాసక శిబిరమున జరుగును.

ఆలోచించవలసిన విషయములు:-

౧. సేవకశాఖయొక్క కార్యక్రమము, ౨. సేవకులకు [ప్రతిఫలము] ౩. సేవకశాఖకు ఉద్యోగ ఎన్నిక.

అయ్యంకి వెంకటరమణయ్య, కార్యదర్శి.

భారతవర్షములోని భాషలు: విద్య నేర్చినవారు

భాష	జనసంఖ్య	విద్యావంతులు
హిందీ	౭౧౫౮౩౦౦౦	౭౧౫౮౩౦౦
బంగాళీ	౫౩౪౬౮౦౦౦	౫౩౪౬౮౦౦
ఆంధ్రము	౨౬౩౭౪౦౦౦	౨౬౩౭౪౦౦
మరాటీ	౨౦౮౯౦౦౦౦	౨౦౮౯౦౦౦
తమిళము	౨౦౪౧౨౦౦౦	౨౦౪౧౨౦౦
పంజాబీ	౧౫౮౩౯౦౦౦	౧౫౮౩౯౦౦
రాజస్థానీ	౧౩౮౯౮౦౦౦	౧౩౮౯౮౦౦
ఒరియా	౧౧౧౯౪౦౦౦	౧౧౧౯౪౦౦
కన్నడము	౧౧౨౦౬౦౦౦	౧౧౨౦౬౦౦
గుజరాతి	౧౦౮౫౦౦౦౦	౧౦౮౫౦౦౦
మళయాళం	౯౧౩౭౦౦౦	౯౧౩౭౦౦

సాధారణముగ పై అన్ని ప్రాముఖ్యమైన భాషలలోను నూటికి పదిమంది మాత్రమే విద్యావంతులని గ్రహించునది.

ఆనందప్రదమైన మార్పు

మహాదేవ దేశాయిగారు

౨౨ జనవరి ౧౯౩౭ వ తేదీ హరిజన పత్రికలో మహాదేవదేశాయిగారు ఆంధ్రదేశపు కాంగ్రెసు నాయకులలో నొకరగు దేశభక్త కొండా వెంకటప్పయ్యగారు ఇటీవల హరిజనుని ఇంట ఆతిథ్యమును స్వీకరించి అనుభవించిన ఆనందమును పాఠకులకు సూచించుటకై వెంకటప్పయ్యగారి సంస్కారక్రమము నిట్లు వర్ణించినారు —

మొన్న మొన్ననే సబర్మతిలో హరిజనాశ్రమమందు ఉండిపోయిన వీరాంధ్రనాయకుడగు దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు చెప్పిన మాటలను ఇక్కడ ఉంచగలుగుటకు నేనెంతో సంతోషించుచున్నాను. వారు వైష్ణవులు. ౭౫ ఏండ్లకింద, అనగా వారు సత్యాగ్రహోద్యమములో చేరక పూర్వము, వారు "అస్పృశ్యు"లనబడు జాతికి చెందినవారలకు దూరముగ తొలగియుండు ఆచారమును పూర్వపు టంతపట్టుదలతో పాటించక ఉన్నను, ఆ ఆచారము నింకను వదలి ఉండలేదు, అయినను బహుశః వారి దృష్టికి ఆఆచారములోని క్రౌర్యము, అధర్మము పట్టియుండవచ్చును. మహాసభలలో వారు ఆఆచారమును ఖండించుటయు గూడ ఖండించియుండవచ్చును. కాని కొద్ది రోజుల క్రిందటివరకు సంపూర్ణమైన హృదయసంస్కారము సంభవించియుండలేదు. వారి జబ్బుదనమేట వారి ఇంటినుండి బయలుదేరి, ఎక్కడికో రైలుబండిలో ప్రయాణముచేయుచు, తన టికెట్టు మరియొకరిదగ్గర ఉన్నందువలన ప్రక్కనుండు ఒక స్టేషనులో బండి దిగవలసివచ్చెను. వారు టికెట్టు తన స్నేహితునివద్దనుండి తెచ్చి చూపించెదమని చెప్పినను రైలు అధికారులు వేరు తరగతిలో ప్రయాణము చేయువారవంటివని రూఢపరుపదగు సాధనమును నమ్మజాలరైరి. వారి టికెట్టు దగ్గరనుంచుకొని యుండిన వారి మిత్రులు మరియొక డబ్బాలో నుండిరి. అందుచే వారు మిత్రునివద్దనుండి టికెట్టు తెచ్చుకొనుటకై తాముండిన పెట్టెనుండి దిగవలసివచ్చెను వారటికెట్టు తీసికొని తిరిగి తమడబ్బావద్దకు పోవునంతలోనే రైలుబండి కదలిపోయెను వారు దగ్గరదమ్మిడీలేక పక్క చుట్టలేక ప్లాటుఫారముపై నిలిచిపోయిరి ఆరాత్రిఅంతయు వారు చలికి గజగజలాడుచు, భోజనములేక పస్తు ఉండవలసినవారైరి. మరునాటి సాయంకాలము హరిజనాశ్రమము చేరువరకువారికి భోజనమే లేదు హరిజనాశ్రమములో ప్రార్థనకాలమున వారు చెప్పినమాటలివి

"ఈరోజు నేను హరిజనబాలికలు వండినఅన్నమును వారిలమధ్య కూర్చుండితినగల్గుట భగవదనుగ్రహమని తలచెదను నాజీవితములో ఇంతవరకు నేను బుద్ధిపూర్వకముగా హరిజనుల ప్రక్కనకూర్చుండి భోజనము చేసి ఎరుగను నేనట్లు చేయుట ఇదే మొదటిసారి నాకు తెలియకుండ నేను వారిప్రక్కన కూర్చుండియుండిన సమయములు ఉండవచ్చును నేనన్నటో నేను ఇదివరకెన్నడో చేసి తీరియుండవలసిన ధర్మమును ఈరోజు బుద్ధిపూర్వకముగా నిర్వర్తించినవాడనైనాను ఈసమయమున నామనస్సునందు కలిగిన శుద్ధిసంస్కారము నన్ను చిరధన్యునిచేయగల్గియున్నది నేను ఇల్లువదలి పోవు నాడెబ్బదవ జన్మదినము నాఆరోగ్యమును చూచుకొనగా నాకు ఇంక ఎక్కువకాలము బ్రతుకగలనను ఆశలేదు అందువలన ఈసంస్కారము నాజీవితమున్నప్పుడే జరిగినందుకు సంతోషపడుచున్నాను

"నేనొకప్పుడు హరిజనుల కంతదూరముండు మతాభిమాని(?)యగు రామానుజీయ వైష్ణవుడను నేనప్పుడు పదిఏండ్లక్రింద గాంధిమహాత్మునితో ఏదో సంభాషణములో సందర్భవశమున నేనుహరిజనులతో కలిసి భుజించుటకు సిద్ధముగ లేనని చెప్పియుంటిని అందుకు మహాత్ముడు "నీబోటి పెద్ద హిందూస్థాన నాయకుడే ఇట్లన్నచో, మనహయాములో స్వరాజ్యము గలదని ఆశించుటకెట్లవకాశము [illegible] రహిందూస్థానమే పతితుల [illegible] స్వరాజ్యము సంపాదించుకొనగలదని నేను చెప్పితిని [illegible] మోక్షమును తానే సంపాదించుకొనవలసి యుండును—అని గాంధిమహాత్ముడనెను ప్రక్కనకుండి ఈమాటలనన్నిటిని వినుచున్న విఠల్భాయి పటేలుగారు నాతోటి ముసలిమొద్దులను సంస్కరించుటకై కాలము వ్యర్థపరచవలదని గాంధిమహాత్మునికి చెప్పిరి తానా విధముగ నన్ను పోనిచ్చువాడనుకానని మహాత్ముడు చెప్పెను, హృదయము సంస్కారముచెందు రోజువరకు ప్రతీక్షయుండి చూచెదనని ఆతను ప్రకటించిరి వారికి నేడు తీరనటి సంపూర్ణ సంస్కారము కావలసినదే అని నేను మొదటినుండియు మనస్సులో నమ్ముచుంటినికాని, ఇంతవరకు నేను దానిని ఆచరణలో అనుభవించలేదు.

"కావున నాకీశుద్ధి సంస్కారమునకు ప్రోత్సహమిచ్చినది భగవంతుడే అయి ఉండడా? పరిస్థితులన్నియు కలిసి నాకుభోజనము లేకుండజేసి నన్నిక్కడికీడ్చుకొని వచ్చినవని మీకందరికిని తెలిసియేయున్నది శుద్ధిసంస్కారమునకు ముందు ఉపవాసము జరిగినచో, ఆసంస్కారము పూర్తికాజాలదు నాకాఉపవాసము కూడ దైవికముగ కలిసివచ్చెను. నాఆనందమునకు మేరలేదు ఈనాటి మీయనురాగమువలన ప్రేమను నేను నాజీవితాంతమువరకు జ్ఞాపకముంచుకొని గర్వించుచుండగలను"

దేశభక్త కొండావెంకటప్పయ్యగారి శుద్ధిసంస్కారమునకు మేము సంతోషించుచు, ఈ సంస్కారమువారి సొంతజీవనములో ఇంకను లోతుకుదిగి నాటుకొనగలదని ఆశించుచున్నాము. వారి హరిజనసేవజేయుటకై అనేక సంవత్సరములు బ్రతికి యుండెదరుగాకయని కోరుచు, ఈదేశమునుండి అస్పృశ్యత వదలిపోవునంతవరకువారు బ్రతికియుండి చూడగలరని ఆశించుచున్నాము

—

జోగేశ ఛటర్జీగారి [illegible] దీక్షా విరమణము

జోగేశ ఛటర్జీగారు [illegible] జైలులోనున్న రాజకీయఖైదీ. వారు కాకోరీరాజకీయ కుట్రనేరములో భాగస్థులని ఎంతమందితో ఖైదులో నుంచబడిరి. వారు రాజకీయ ఖైదీలను అధర్మమగు దుర్నీతికిపాలైన దొంగలను నున్నవారలతో సమానముగ చూడక, వారికి తోడునీడ, వార్తాపత్రికలు, మున్నగు కొన్ని సౌకర్యముల నొసగవలెనని ప్రభుత్వాధికారులను కోరియుండిరి వారు ఏఅధికారులకు ఈ కోరికలను తెలియజేసియుండిరో వారలనుండి ఎంతకాలముచూచినను జవాబు రాలేదు. వారికిపని నిగ్రహము తమకోరిక న్యాయమైనదని పట్టుదలను ప్రభుత్వమువారికి తెలియపట్లు చేయుటకై నవంబరునెల ౧౦వ తేదీనుండి నిరశనవ్రతదీక్ష ప్రారంభించిరి

రోజులుగడచినవి, నెలలు గడచినవి కాని ప్రభుత్వమువారు కదలలేదు మెదలలేదు దేశీయులకిది ఎట్లు తెలిసెనో ఏమోకాని, తెలిసినప్పటినుండి,జోగేశుని "న్యాయమైన" కోర్కెలను ప్రభుత్వముచే తీర్పించి నిరశనవ్రతదీక్ష చాలింపజేయుటకు గట్టిఆందోళన చేయుచుండిరి. అసెంబ్లీలో ప్రభుత్వదృష్టిపై ఈ విషయమును తెప్పించుటకు బాబు రాజేంద్రబాబుగారు కాంగ్రెసు సభ్యులను హెచ్చరించిరి. కాని అవిషయములో తేదలచబడిన తీర్మానములన్నియు, అవి సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమునకు చెందిన విషయమనియు, ఇండియా ప్రభుత్వమువారు జోక్యము కల్పించుకొనజాలరనియు చెప్పి ఎగురగొట్టబడెను.

తుదకు సంయుక్తరాష్ట్ర శాసన సభలో మార్చి ౧౦వ తేదీనాడు చౌదరి బాలదేవుగారు అడిగిన ప్రశ్నకు ఉత్తరముగా హోంమెంబరుగారు సమాధానమిచ్చుచు, జోగేశునిపై కఠినదీక్షను పురికొల్పిన కారణములను విచారించుటకు ఇప్పటి ప్రభుత్వాజ్ఞలు అనుమతించవనియు, ౬— [illegible] ౧౯౩౭ నాడు (జోగేశుడు నిరశనదీక్ష [illegible]) వారి బరువు ౧౩౦ పౌను లుండెననియు, లక్నో జైలులో ౨౨ డిసెంబరు ౧౯౩౬ నాడు చేర్పబడినప్పుడు ౧౧౨ పౌనులుండెననియు, తర్వాత ౨౩ ఫిబ్రవరి నాడు ౧౧౧ పౌను లుండెననియు, ఇదిఅంత ప్రమాదము కాదనియు, అందుచే జోగేశుడు నిరశన వ్రతదీక్షను ఏషరతుపెట్టకుండ చాలించినచోగాని ప్రభుత్వమువారు వారికోర్కెల దీర్పు విషయమై ఆలోచించరనియు చెప్పిరట

ఆరోజే మోహనలాలు సక్సేనాగారు, రఫీ అహమ్మద్ కిద్వాయిగారు, పండిత్ బాలక్రిష్ణశర్మగారు జోగేశునివద్దకుపోయి మాట్లాడి, నారింజపండ్ల రసమిచ్చి నిరశనదీక్షను చాలింపజేసిరి

ఇప్పుడు జోగేశుని క్షేమమును చూచుచుండుటకు ఒకఖైదీ తోడుగ ఉంచబడినాడట

—

పుండు కుదురుకొన్నది

ఒక నా బంధువునికి ఇంట మానవములో పుండుపుట్టి ఎంతో బాధపడిరి. ఎందరు డాక్టర్లు ఉపచారముచేసినను బాధ తగలేదు. ఆపరేషను చేయనిది వ్యాధి కుదురదని వారలభిప్రాయపడిరి. కాని తుదకు వంశత ముతో హరలాలు హకీం లక్ష్మవి చౌకు మైదానుఖాన్ చార్మినారు హైదరాబాద గారి ఔషధము (లోపల, బైట) వాడినవెంటనే నెలరోజులలో రోగికి ఆరోగ్యము చేకూరినది.

ఇట్లు
మహమ్మదు అబ్దుల్ రషీదు ఖాన్
వకీల్ హైకోర్టు, పంజేషా, హైదరాబాదు

SOZINA
సోజీన
అంటువ్యాధి, పరమ
రోగములకై రామబాణము

SOZINA

మొదటి మోతాదుతోనే మూత్రద్వారము నందలి మంటపోయి బాధ పూర్తిగా తగ్గిపోవును. మూడు దినములు గుండు వాడిన చో చీము పూర్తిగా నయమగును. ఒక నెలలోపల ఉండిన రోగమైన ఒక సీసా చాలును. చిరకాలపు రోగమైన రెండు సీసాలమందు ఉపయోగించవలెను. ఒక సీసాలో మూడు దినములమందు తోమ్మిది మోతాదులుండును.

వెల సీసా ౧కి రూ 2—8—0 పాకింగు తపాలఖర్చు వేరు

హకీం జోహర్ వెల్లోరి
గన్నీఖానా, గోషామహల్, హైదరాబాదు దక్కన్.

అనేక సంవత్సరములుగా

కిర్లోస్కర్ కినాయత్ రహాట్ ను పనిచేయుచున్నట్లు కొలతిచేసి చూచినారు. మిక్కిలి తక్కువ ఖర్చుతో నీరు పొందించుకొనుటవల్ల మీకు లాభము. వివరములకు క్రింది అడ్రసుకు వ్రాయుడు —
కిర్లోస్కర్ బ్రదర్స్, లిమిటెడ్ కిర్లోస్కర్వాడి
ఏజెంట్లు — [illegible], సికింద్రాబాదు (దక్కన్)

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడ్

హైదరాబాదు, సికింద్రాబాదు.

మేము మాయా రజతోత్సవ సందర్భములో ఖాతాదారులకై మాపరముగా వచ్చు చెల్లింపులకై త్వరలోనే ఉన్నను లేకున్నను క్రొత్త సంవత్సరమునుంచి వాటవనాలు కోట్లను చాలా తగ్గించినామని తెలుపుటకు ఆనందము కలుగుచున్నది.

చెక్కుకు నాలుగుఅణాల చొప్పున యిప్పుడుండు చార్జిని పూర్తిగా తీసివేసితిమి. వసూలు చార్జీలు నూటికి 4 అణాలనుంచి నూటికి 2 అణాలకు తగ్గించబడినవి, కాని 1 చెల్లును కనీసపు చార్జీ 4 అణాలు.

ఇందుచే మాపూర్వపు ఖాతాదారులు ఇంతకుముందుకంటె ఎక్కువబిల్లులు తెమ్మని కుత్సాహపడుదురని నమ్ముచున్నాము. హిందూదేశమంతటను 80 శాఖలును, కేటాయించిన హిందూదేశములో ప్రధానమగు నిజాయితీ బ్యాంకువలన క్రొత్తిఖాతాదారులకు చూపబడిన పనులు చౌకగాను నిరుపద్రవముగాను జరిపేదనలుగుచన్ని నచ్చచెప్పుచున్నాము.

ఇ. థామస్
(హైదరాబాదుదక్కన్) శాఖ ఏజంటు

ప్రతిచోటను దొరకును ప్రతిచోటను దొరకును

సుగంధముగల మంచిగంధపుచెక్కలు

దొంగమొద్దలైనవి ఏమియు కలిసియుండ లేదు,
శుద్ధచందనము మాత్రమే.
ఒకసారి వచ్చి పరీక్షించుడు
గమనిక: హావడ్లు [illegible] జాతిదైనుయైన సాటేను, అటో పిరోజు, వంట్లపాడి, నస్యము, ఇంగువ అమ్మబడును.
మూవాక్ల మంచిమాలు దొరకును
డేవిల్ అండసన్స్, (౧౪౪) సదాశివపేట
మధుసితో హౌస్, పూనా
ఏజంటు: ఏ.కే. అండ్ సన్స్, ౧౬౯
సుల్తాన్ బజారు, హైదరాబాదు (దక్కన్)

H. P. H

బొంబాయి నగలవర్తకుడు హైద్రాబాదులో
కొలది రోజులు మాత్రమే యుండును
పెద్ద నగలరాసి

నవనాగరికత గల—చాలా అందమైన నగలు
అనేక రకములు నగలు—చౌక ధరలు గల నగలు
ఎన్ని దినములుండునో నిరీక్షించుచున్నవారలు
అలసించవద్దు ! త్వరపడుడు !!
ఈ క్రింద అడ్రసులో విచారించుడు.—

జీ. తారాచందు జవహరి,
[illegible] బిల్డింగు, హైద్రాబాదు.

ది వీనస్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, ఢిల్లీ.

బ్రాంచి ఆఫీసు—సికింద్రాబాదు

(స్థాపితము 1920)

కొలదిసంవత్సరములలోనే కంపెనీ అద్భుతమగు అభివృద్ధిగాంచినది.
మిక్కిలి సౌకర్యమైన, లాభకరమైన, నవీనపద్ధతులుగలవు.
మా పాలిసీలకొరకు త్వరపడుడు!
నైజాం రాష్ట్రమంతటను జీతము పైనగాని, కమీషను పైగాని పనిచేయుటకు పలుకుబడిగల ఏజంట్లు కావలెను.
దరఖాస్తులు యీక్రింది చిరునామాకు పంపుడు:—

జి. పి. రావు,
రెప్రజెంటేటివు మేనేజరు
The Venus Assurance Co., Ltd
DELHI.
బ్రాంచి ఆఫీసు మార్కెటుస్ట్రీటు, సికింద్రాబాదు

హారక్యూలస్ వక్కసివత్రి

మదరాసునగరములో పేరొందిన
త్రిమూర్తుల రంగుబాకులు - రబ్బరుస్టాంపులు, లెక్కకేళ్లకు పేరొందిన
పరిశ్రమాలయము రవి ప్రెస్
కోటలాగు ఉచితము 7/34 ఆదియప్పనాయకన్ వీధి సాహుకారిపేట, మదరాసు

ఆంధ్రులకు
౭౦ లక్షల నిజాం రాష్ట్రాంధ్రుల ఆశోన్నతికి ముఖ్యసాధనము గోలకొండ పత్రిక ...

గోలకొండపత్రిక
GOLKONDA PATRIKA
HYDERABAD-DECCAN
The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizam's Dominions.

Vol. 10. | Thursday 12—3—1936 | No. 84

సోదరద్వయము

నండూరి వేంకట కృష్ణమాచార్యులుగారు, బి. ఏ.

[ఈ వ్యాసములోను ఐర్లండు స్వాతంత్ర్యమునకై పోరాడిన ఆదేశీయులైన మరియిరువురు నాయకులచరిత్ర వ్రాయబడుచున్నది.]

ఐర్లండు దాస్యవిముక్తికై ౧౯౧౬ వ సంవత్సరంలో పాటుబడిన మహాపురుషు లెందరో కలరు. వారుపడిన కష్టము లెట్టి పాషాణ హృదయులనైనా కరగించివేయును. దేశభక్తుడు ప్రతివాడును అగ్నిపరీక్షలకు గురియగుచున్న ఆ రోజులలో కూడ షియరుసోదరుల చరిత్ర ప్రజల హృదయాలను కలచివేసినది. బ్రతికినంత కాలము వారలు జనుల ప్రేమ గౌరవాలనుకొల్లగొని, మృత్యుముఖమునం జొచ్చి దివ్యపురుషులైపోయినారని కెగసిరి. ఉల్ఫ్‌టోను, ఎమ్మెట్, రస్సెల్, ఫిట్జ్‌రాల్డు మున్నగు సుప్రసిద్ధ దేశసేవకులున్న రోజులలోనే షియరు సోదరులను అమూల్య రత్నములనగా ప్రజలు మాచుకొనెడివారు. ప్రజానాయకులై దేశస్వాతంత్ర్యము నార్జించ జన్మించిన దివ్యపురుషులగా వారిని భావించెడివారు. షియరుసోదరులుమాతృదేశవిముక్తికై గావించిన ప్రయత్నాలు, దేశద్రోహులవల్లనాపు పట్టుబడుట రాజద్రోహ మొనర్చిరని బ్రిటిషు ప్రభుత్వమువారు వారలవిచారించి ఉరిశిక్ష విధించుట మొదలుగాగల విషయాలు చదువుటకు చాల హృదయ విదారకములుగా ఉండును.

షియరు సోదరుల తండ్రిపేరు జాన్ షియరు ఆయన ఐర్లండు దేశపు పార్లమెంటులో సభ్యుడు కార్కు-నగరములో చాల పలుకుబడి గలవాడు. వడ్డీ వ్యాపారస్థుడు. విశాలదృష్టికిని, దయార్ద్ర హృదయానికి, గుప్తదానాలకు పేరొందినవాడు.

సోదరు లిద్దరిలో పెద్దవాడగు హెన్రీ ౧౭౫౩ వ సంవత్సరములో జనన మొంది డబ్లిన్ నగరములో నున్న ట్రినిటీ కళాశాలలో విద్యాభ్యాస మొనర్చి సైన్యములో చేరెను. కాని ఆతని స్వభావానికి ఆ ఉద్యోగం సరిపడనందున వదలిపెట్టి న్యాయవాద పరీక్షకు చదివి పట్టము నొందెను. జాన్ అన్నకంటె మూడేండ్లు చిన్నవాడు. అన్నకంటెను పట్టము పొందుటకు రెండేండ్లకు పూర్వమే వకీలువృత్తిని అవలంబించి పనిచేయుచుండెను.

స్వభావశీలాల రెండింటియందు అన్నదమ్ముల మధ్య చాల వ్యత్యాసము కలదు. హెన్రీ శాంతుడు, నమ్రుడు పెట్టుకొన్న నియమము తప్పి అణుమాత్రము చలింపకుండా నమ్మిన కార్యమునందు ప్రబల విశ్వాసంతో పనిచేయువాడు. జాన్ ధైర్యవంతుడు. ఆవేశపరుడు, శక్తివంతుడు, వ్యూహములు పన్నుటయందును వాటిని కొనసాగించుటయందు జంకు గొంకులు లేకుండా నుండగలిగినవాడు. సాహసవంతుడు. మేధావి. ఏదైన చేయ నిశ్చయించుకొన్నచో మరుక్షణంలో చేయునట్టి స్వభావము గలవాడు. కొన్నాళ్ల హెన్రీకెప్పుడు జాన్ మార్గదర్శి. నాయకుడు. అతనెప్పుడూ చిన్న పెదుగువంటి తమ్ముని అనుసరించుచుండేవాడు. తండ్రి మరణానంతరం ౧౫౦౦ల రూపాయలఆస్తి అతనికివచ్చింది. కాని అజాగ్రత్తవల్ల నాతడు దానిలో సగము గోల్పోయెను. ప్రభుత్వమువారిచే నిర్బంధింపబడువరకు సోదరు లిద్దరును వకీలువృత్తివల్ల బాగా ధనార్జనచేయుచునే ఉండిరి.

౧౭౯౨ వ సంవత్సరంలో సోదరద్వయం వారిస్వగ్రామాన్ని మాడబోయిరి అప్పటినుండి వారిజీవితాలు పూర్తిగా మారిపోయినవి వారు ఫ్రాంసుదేశానికి వెళ్ళినప్పటికి ఫ్రెంచి విప్లవాగ్నిజ్వాలలు మిన్నుముట్టుచుండెను. [illegible] బ్రిస్టారూ మున్నగు ప్రజానాయకుల వాంగ్మూలములవల్ల వారిలో స్వాతంత్ర్య ప్రేమ దాస్యవిముఖత మున్నగు ఉచ్చభావములు జనించెను. వారలు జీవితాంతము వరకావాని వీడలేదు. ౧౭౯౩ జనవరిలో తమఐర్లండు దేశానికి తిరిగిరావటం తోడనే "సంయుక్త ఐరిషు సమితి" లో సభ్యులుగా చేరిరి వెంటనే జాన్ సమితి సభ్యులలో ఒకముఖ్యసభ్యు డాయెను. జనులలో కార్యోత్సాహాన్ని ఉత్తేజాన్ని పుట్టించుటానికి సమితియొక్క డబ్లిన్ శాఖ ప్రకటించిన ప్రతిప్రకటనమీద నాతనిసంతకముండెను. ఆరోజులలో సమితిఐరిషు శాసనసభలో సంస్కరణాలను ప్రవేశపెట్టడానికి ప్రయత్నించుచుండెడి కాని ప్రభుత్వము ప్రచారవ్యాలను పొల్పడుటచే, సమితి, ఐర్లండును యింగ్లండునుండి విడదీయుటయే ముఖ్యోద్దేశము గావించుకొన్నది ఈ ద్దేశమువార్చినంతనే సమితినుండి - పిరికిపందలు చంచలమనస్కులువెడలిపోయిరి. కానిషియరుసోదరులు మాత్రము వెనుకంజవేయలేదు. సంకటపరిస్థితులు సమితినెదుర్కొనిన కాలదిబానియందు వారికి భక్తిశ్రద్ధలు యినుమడించినవి మాతృదేశస్వాతంత్ర్యముకొరకు పాటుపడవారికిపట్టుదల హెచ్చినది

౧౭౯౫ మొదలుకొని ౧౭౯౮ వ సంవత్సరంవరకు వారుతమన్ధృత్వవల్ల ధనాగన గావించుకొంటూ సమితి కార్యముల నమితోత్సాహంతో కొనసాగించుచు ఉండిరి ౧౭౯౮ వ సంవత్సరం మార్చినెలలో సమితియొక్క కార్యసంఘాన్ని ప్రభుత్వం నిర్బంధించింది. అందువల్ల సమితి కి చాలనష్టంకలిగింది. నాయకులతోపాటు సమితియొక్క గుట్టుమట్టులన్నీ ప్రభుత్వంవారి వశమైనవి. పట్టుబడినవారి స్థానాన్ని పనిచేయుటానికి జాన్ షియరు నియమింపబడెను. అతనికి స్వాభావికమైన కార్యోత్సాహంతోను, శక్తితోను ఆపెడుపని ప్రారంభించెను. అప్పుడు టోన్ ఫ్రెంచిదేశంలో ఉండెను. ఒకన్నర్ యింగ్లాండులో చిక్కుకొనెను. రస్సెల్, ఎమ్మెట్, ఫిట్జ్‌రాల్డు జైలులోపడియుండిరి. అయినప్పటికి జాన్ షియరు జంకలేదు దానికిబదులువారంగరి మనోరథమైన 'ఆయుధబలమును తీసుకొనివచ్చుటకు ఆహోరాత్రాలుపాటుపడగోడగెను. ౧౭౯౮ మే ౨౩ వ తేదీని తిరుగుబాటుప్రారంభించ వలసినదని జాగాఅతడు నిర్ణయించెను. వెక్స్‌ఫర్డు, కిల్దేర్ జిల్లాలలో పర్యటనమొనరించి అక్కడ సర్వసన్నాహములు గావించి కార్క్ జిల్లాకుపోవుటకు బయలుదేరుమందుగా నాతను ప్రభుత్వంవారిచేతిలో చిక్కెను. స్పెన్స్ హాల్ జైలులో నాతడు పెట్టబడెను

ఐర్లండులో బ్రిటిషుప్రభుత్వగూఢచారులుగపనిచేసిన వారందరిలో కప్టెన్ వారన్స్ ఫోర్డుఆరమ్‌స్ట్రాంగును మించినవాడు మెంకొకడులేడు. అతడు జాన్‌యొక్క పరిచయము సంపాదించి ఐరిషువారి స్వాతంత్ర్యము కొరకై ధనప్రాణములను లెక్క-సేయక పాటుపడునట్టి సభ్యుడుగ అతనికి విశ్వాసము కల్గించెను అంతటినుండియు అనుదినము షియరుసోదరుల యిండ్లకుపోవుచు వారిపిల్లలతో ఆడుచు కుటుంబములో ఒకడుగమారిపోయి, వారిగుట్టుమట్టులనెల్ల ఎరింగి బ్రిటిషుఆధికారులకు తెలియజేయుచుండెను. షియరుసోదరులు మే ౨౧ వ తేదీన నిర్బంధింపబడిరి. జూన్ ౧౨ వ తారీఖున వారికిప్రతికూలముగ సాక్ష్యము చెప్పుటకు ఆరమ్‌స్ట్రాంగ్ బోనెక్కెను.

విచారణమును నాటికి వాయిదా వేయవలెనని సదిగా నిందితుల న్యాయవాదియగు కర్రాన్ కోరెను. కాని న్యాయాధిపతి ఆకోర్కెను పెడచెవినిపెట్టెను. మరునాటిఉదయమునకు ఎనిమిదిగంటలకు విచారణముగిసెను. జ్యూరీసభ్యులు పదినేదునిముసములలోనే షియరుసోదరులు దోషులని నిర్ణయ మొసంగిరి.

ఉమ్మట జాన్ షియారునిట్లు గంభీరమును దృఢమునైన కంఠముతో నిట్లువాఙ్మూల మొసంగెను.

"న్యాయాధిపతులారా! మీరు మాకు శిక్ష విధించుటకు పూర్వం నాల్గు మాటలు చెప్పగోరెదను. ఏలనన- మీరు విధింపబోవు శిక్షకంటెను దుర్భరమైన భారమొకటి నాహృదయాన్ని క్రుంగదీయుచున్నది అది నాపైమోపబడిన నేరము వినినప్పటినుండికలిగినది విచారణలో నేనానేరము గావించినట్లు రుజువుచేయబడుటచే ఆ భారము ద్విగుణీకృతమైనది. నాదేశీయులగు జూరీ సభ్యులు ప్రభుత్వసాక్షులందరూ సత్యమే చెప్పిరని చెప్పిరి నామనసులోనున్నది చెప్పుటకు నాకీ యవకాశం దొరికియుండనిచో నా హృదయాన్నణచుచున్న ఆభారమునకు నాభాగ్యము అంతముండేదికాదు. జూరీ సభ్యుల్నిగాని వారి నిర్ణయాన్నిగాని విమర్శించుట నా ఉద్దేశంకాదు. నాపై మోపబడిన నేరంలోని ఒకభాగాన్ని మీకు జ్ఞాపకం తెచ్చుకొన కోర్తాను. ఆ భాగాన్ని తలంచినంతనే నాకు కంపర మెత్తుచున్నది, మీయెదుటను-యిక్కడచేరిన యీ ప్రజలయెదుటనే నా నేరము చేయలేదని చెప్పుటకు నాకీఅవకాశం దొరికియుండనిచో నాకు జీవితమే దుర్భరమయ్యేది నా ధైర్యస్థైర్యములు నిర్వీర్యమైపోయెడివి ఐర్లండుదేశంపక్షం పోరాడు సైన్యానికి ఏమాత్రంకూడా సహాయంచేయవద్దని నా దేశీయులకోరినానని నాపై నేరంమోపబడుతు ఇక్కడ కూడిన ఆశేషజనులలో నాస్నేహితులమాటుండినిచ్చ-తుదవకు పరిచయస్థులెవ్వరైనానేను శరణుజొచ్చిన శత్రువునకు నిలువనీడనీయవద్దన్నానని చెప్పినట్లు నమ్మినచో ఉరిశిక్షకేకాదు యింకే క్రూరశిక్షకైనా నే నర్హుడనగుదును. త్వరలోనే యేపరమేశ్వరునిపాదసన్నిధికిపోవుచున్నానో ఆపరమేశ్వరుని సాక్షిగ చెప్పుచున్నాను. తప్పునిసరి అయినచోగాని తోడి మానవులలో నెవ్వాని ప్రాణంతీయకూడదనియే నాదృఢవిశ్వాసం. ఇక్కడ యిప్పుడు నేనిట్లు బహిరంగముగాచెప్పుటచే నాహృదయానికి అన్యత్రాలభ్యమైనగాని శాంతి కలిగింది. దీనివల్ల మృత్యుముఖము చొరనున్న నామాటలు నాతో నేకీభవింపనివారి మనోభావాలనుకూడ మార్చునను కొంటాను. నాపై మోపబడిన నేరముతో పోల్చదగినది. హత్యకంటె యింకొకటిలేదని భగవత్సాక్షిగ చెప్పుచున్నాను. లొంగిన శత్రువుయొక్క ప్రాణముతీయుటకు హత్యచేయుటకు ఎట్టిభేదంలేదని నా దృఢాభిప్రాయం. నన్నట్టి నీచునిగ భావించక నామాటల నమ్మవలసిందని న్యాయాధిపతులను నాదేశస్థులను కోరుచున్నాను. భగవంతుడు నన్నట్టి దుర్మార్గునిగ ఎంచడనియే నా విశ్వాసం. న్యాయాధిపతులారా! మిమ్మల్ని నే కోరేది యింకేదీలేదు. నాస్వదేశస్థులగు జూరీ సభ్యులే నన్ను నేరస్థునిగ తలంచినారు. నేరమునకై శాసనప్రకారం నాకు శిక్షవిధింపబడనున్నది. ఆశిక్ష ననుభవించటానికి నేను సిద్ధంగా ఉన్నాను కాని నాదొక్క ప్రార్థన ఉంది. అది నాకుసంబంధించినది కాదు. నాకుప్రాణాధికుడైన సోదరుడొకడున్నాడు. నాకతని మీదఉన్న ప్రేమ నాప్రార్థనకు కారణం కాదు ఆతడు పురుషుడు. నాపరిస్థితులలో నాతడున్న చావునకు వెరవడని నానమ్మకము. కాని నాకంటె అతనికి ప్రేమబంధాలు ఎక్కువగలవు. శిక్ష రద్దుచేయుండని నేనుకోరను. అది యీ న్యాయస్థానానికి మించిన విషయమని నాకుతెలుసును. న్యాయాధిపతులకు ఉచితమని తోచినంతవ్యవధి వారికీయకోర్తాను. అతని కుటుంబపరిస్థితులు సరిగాలేవని మాకు తెలుసును. అతడే వాటిని చక్కబెట్టుకొనగలిగినవాడు పైగా మాయిద్దరి మరణంతోను మాతల్లి పుత్రహీన యగుచున్నది. ఆవిషయం కూడా మాకు తెలుసును. మీసోదరులలో యిద్దరు రాజసేవయందు మరణించిరి. కోరినంతత్వరలో నన్నురదీసి నాసోదరునికి మాత్రం కొంచం అవకాశం ఒసంగవని ప్రార్థించుచున్నాను. అట్లైన మాకుటుంబముపై పడనున్న యీవిపత్తుల భరించుటకు మావాళ్లకు కొంచం ధైర్యం చేకూరగలదు. ఇదియే నాప్రార్థన. చనిపోవువరకు జ్ఞాపకం ఉంచుకొంటాను. మనలనందర్ని దయార్ద్రహృదయులగా సృష్టించిన ఆపరాత్పరుని మీక్షేమానికై ప్రార్థిస్తాను. ఇదియే నాకోరునది. ఇంకేమియు చెప్పుటకులేదు."

న్యాయాధిపతిశిక్ష చెప్పటానికిప్రారంభించేటప్పటికి నాల్గుగంటలైంది. మరునాటిప్రాతస్సే ఆసోదరుల ఉరితీయుటానికి నిశ్చయింపబడింది. జూలై ౧౪ వ తేదీ శనివారంనాడు ఉరితీయువారినుంచే గదిలోనికి వారిని మార్చిరి. అక్కడ నేవారిరువురు భాష్పనయనాలతో కడసారి కౌగిలించుకొనిరి. అంతటవారి చేతులు కట్టివేయబడినవి. 'నల్లనిటోపిలను కనుబొమ్మలంటువరకు తగిల్చిరి. ఒకరిచేయి నింకొకరుపట్టుకొని వారిద్దరూ ఉరికంబమెక్కిరి. జ్యేష్ఠసోదరుడు మాత్రము కొంచం చలించెను. కాని కనిష్ఠుడు జంకలేదు. ఇరువురు ఒకతల్లికడుపుననే పుట్టినారు-ఒకచోటనే వసించిరి. ఒకటే శరీరముగా మెలగినారు. దేశస్వాతంత్ర్యదేవత నొక్కదాన్నే ఉపాసించిరి కడకు ఒక్కసారే వారిద్దరు అనంతమునందు విలీనమైపోయిరి.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. Balakrishna Reddy.